క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మల్హర్: మండలంలోని తాడిచర్లకు చెందిన కారుపాకల కొమురమ్మకు రూ.34,000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్యలు లబ్ధిదారుడికి శనివారం అందించారు. వారి వెంట తాడిచర్ల గ్రామశాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, ఆకుల శ్రీనివాస్, ఇందారపు ప్రభాకర్, దుర్గాప్రసాద్, మేనం సతీష్, పుప్పాల రాజు, యూత్ అధ్యక్షుడు మేనం శ్రీనివాస్ ఉన్నారు.

ప్రజాప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే

చిట్యాల: మండలంలోని నవాబుపేట జీపీకి జాతీయ స్థాయి అవార్డుకు (కార్బన్ న్యూట్రల్ విషెస్ పంచాయతీ పురస్కార) సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ రత్నాకర్‌రెడ్డిని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేష్‌మిశ్రాలు వేర్వేరుగా అభినందించారు. ఎమ్మెల్యే సర్పంచ్ సాయిసుధాతో పాటు జెడ్పీటీసీలు గొర్రె సాగర్, పులి తిరుపతిరెడ్డిను కూడా సన్మానించారు.

వేతన అమలుపై హర్షం

కాటారం: ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు 12 నెలల వేతనాన్ని అమలు చేస్తూ సీఎం కేసీఆర్ ప్రకటించడంపై కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం హర్షం వ్యక్తం చేశారు. స్థానిక అంబేద్కర్ కూడలిలో సీఎం కేసీఆర్, మంత్రి సత్యవతిరాథోడ్ చిత్రపటాలకు సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జైపాల్‌నాయక్, ప్రధాన కార్యదర్శి జితేందర్‌నాయక్, ఉపాధ్యక్షుడు రమేశ్‌బాబు, రజిత, నాగేశ్వరరావు, వీరన్న, జ్యోతి, రమేశ్, లక్ష్మణ్, స్వాతి, రమ, విశ్వనాథ్, పురుషోత్తం, సుదర్శన్ పాల్గొన్నారు.

వేడుకలు ఘనంగా నిర్వహించాలి

చిట్యాల: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా, రాజకీయ పార్టీలకుకతీతంగా ఏప్రిల్‌లో మహనీయుల జయంతి ఉత్సవాలు ఉన్నందున వాటిని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గుర్రపు రాజేందర్, జన్నె యుగేందర్, రాజేందర్ పాల్గొన్నారు.

ఉపాధి పనులపై పరిశీలన

చిట్యాల: మండలంలోని చల్లగరిగ, జూకల్ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ రామయ్య, ఏపీఓ హలీం, ఎస్ఆర్‌బీ ప్రసాద్ శనివారం పరిశీలించారు. సమాంతర సామాజిక తనిఖీలలో భాగంగా అక్కడి కూలీలతో వారు మాట్లాడారు. శనివారం నుంచి పని వేతనం రూ.272 పెరిగిందని పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ చట్టం గురించి కూలీలకు అవగాహన కల్పించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మేట్‌లు, కూలీలు పాల్గొన్నారు.

నిరసన



భూపాలపల్లి అర్బన్: ఎక్సైజ్‌శాఖ అధికారుల వైఖరిని నిరసిస్తూ ఎన్ఎస్‌యూఐ నాయకులు శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టివాడ సురేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రతి కాలనీ, కిరాణం దుకాణాల్లో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులను ఏర్పాటు 24 గంటల పాటు మద్యం అమ్మకాలను చేపడుతున్నారని ఆరోపించారు. నాయకులు అఖిల్, కార్తీక్, తిలక్, నవీన్, రితీష్, అజయ్‌లు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలి



కాటారం: గ్రామాల్లో క్రీడాకారుల నైపుణ్యతను పెంపొందించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న క్రీడా ప్రాంగణాలను క్రీడాకారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎల్‌పీఓ సుధీర్‌కుమార్ అన్నారు. మండలంలోని విలాసాగర్‌లో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు భూ వివాదం నెలకొనగా శనివారం ఆయన సమస్య పరిష్కరించి క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు రోజు ప్రాక్టీస్ చేసుకోవడానికి, ప్రజల వ్యాయామానికి క్రీడా ప్రాంగణాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఎంపీఓ ఉపేంద్రయ్య, సర్పంచ్ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి సునీత ఉన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

● ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజన



టేకుమట్ల : మహిళలకు బహుమతులను అందిస్తున్న సరోజన

టేకుమట్ల: చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజన అన్నారు. శనివారం మండలంలోని సోమనపల్లి అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్వాడ్‌లో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలతో వంటలు చేసి గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. అలాగే వయసు, ఎత్తుకు తగ్గ బరువుతో ఉన్న పిల్లలకు సైతం బహుమతులను అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, అంగన్‌వాడీ టీచర్ తిరుమల, పాల్గొన్నారు.

చిట్యాల: బాల్యవివాహాలు చేసుకోవడం నేరమని, వాటివల్ల అనేక అనర్థాలు వాటిల్లుతాయని ఎంపీడీఓ రామయ్య అన్నారు. శనివారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలబాలికలు సరైన సమయంలో తీసుకోవాల్సిన సమతుల ఆహారం, చదువు యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జయప్రద, సర్పంచ్ ఇరుకులపాటి పూర్ణచందర్ రావు, ప్రిన్సిపాల్ సుమలత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. మండలంలోని ఏలేటిరామయ్యపల్లిలో అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ ఏలేటి సరోజన అధ్యక్షతన పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జయప్రద హాజరై మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన చిరుధాన్యాల వంటకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏలేటి మల్లక్క, వార్డు సభ్యులు మర్రి నరేష్, అంగన్‌వాడి టీచర్ ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని నాగారం క్లస్టర్ పరిధిలోని గ్రామాలతో పాటు గొర్లవీడు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించారు. నాగారంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ రాజేశ్వరీ అధ్వర్యంలో సర్పంచ్ రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడారు. వార్డు సభ్యులు భాగ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలి

మొగుళ్లపల్లి: చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని సర్పంచ్ బల్గూరి తిరుపతిరావు అన్నారు. శనివారం మండలంలోని రంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ టీచర్ శ్రీవాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి పోషకాహారం పై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, ఉప సర్పంచ్ వైనాల ప్రియాంక, ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు...



మాట్లాడుతున్న ఎంపీడీఓ రామయ్య.

రేగొండలో...

రేగొండ: మండలంలోని రంగయ్యపల్లి సెక్టార్ అంగన్‌వాడీ సెంటర్‌లో సర్పంచ్ దగ్గు సంధావెంకన్న, ఎంపీపీ పున్నం లక్ష్మీరవి ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వణీంద్రమణి, పంచాయతీ కార్యదర్శి జీవిత, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్



టేకుమట్ల : పరీక్ష ప్యాడ్లను అందిస్తున్న ఓంనారాయణ

చిట్యాల: మండలంలోని జూకల్ జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాలలో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు హెచ్ఎం చంద్రశేఖర్ పరీక్ష ప్యాడ్లు, ఇతర సామగ్రిని అందించారు. వార్షిక పరీక్షల్లో విద్యార్థులు 10/10 ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టేకుమట్ల : మండలంలోని వెంకట్రావుపల్లి ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన సరస్వతీ విద్యానికేతన్ కరస్పాండెంట్ నేరేళ్ల ఓంనారాయణ శనివారం పరీక్ష ప్యాడ్లను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వార్షిక పరీక్షలు 10 జీపీఏ సాధించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల సదయ్య, అబ్దుల్‌రహీం, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: కాళేశ్వరంలోని జిల్లా పరిషత్ ఉన్నత, గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలల పదోతరగతి విద్యార్థులకు కాళేశ్వరం దేవస్థానం పాలకవర్గం పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను పంపిణీ చేశారు. శనివారం మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని విద్యార్థులకు దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, ఈఓ మహేష్‌ల ఆధ్వర్యంలో సరస్వతీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, వసంత, ఎంపీటీసీ మమత, ధర్మకర్తలు కలికోట దేవేందర్, అడప సమ్మయ్య, కుంభం పద్మ, సిద్దాంతి భానుప్రకాశ్, కామిడి రాంరెడ్డి, డి.ప్రశాంత్‌రెడ్డి, అర్చకుడు ఫణీంద్రశర్మ, సీనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వర్, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గణపురం: విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్‌ను సొంతం చేసుకుంటారని ఎస్సై అభినవ్ అన్నారు. శనివారం స్థానిక కస్తూర్బా బాలికా విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మీ, శోభారాణి, రాజ్యలక్ష్మీ, చంద్రకళ, సుమలత, రమ్యక్రిష్ణ, పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

● జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి

భూపాలపల్లి రూరల్: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధిలో ముందుంచాలని జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని అన్నారు. శనివారం జెడ్పీ కార్యాలయంలో శ్రీహర్షిణి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు అభివృద్ధిపై ప్రజాప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో వడగళ్ల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎకరానికి రూ.10వేల చొప్పున పరిహారం ప్రకటించారని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలకేంద్రాల్లో వైద్యాధికారి అందుబాటులో ఉండాలన్నారు. అటవీ సంపదను, వన్య ప్రాణులను కాపాడే చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ జంతువులను వేటాడేవారిపై కఠినంగా వ్యవహరించాలని ఫారెస్టు అధికారులను సూచించారు. సమావేశాల్లో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కల్లెపు శోభ, జెడ్పీటీసీలు పులి తిరుపతి రెడ్డి, జొరుక సదయ్య, గొర్రె సాగర్, జెడ్పీ సీఈఓ రఘువరన్, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, అటవీ, మత్స్య, పశు సంవర్ధక, క్రీడా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఐని కలిసిన ఎంఎస్‌పీ నాయకులు

భూపాలపల్లి రూరల్: పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చి సీఐ రాంనర్సింహారెడ్డిని జిల్లా ఎంఎస్‌పీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సీఐని కలిసిన వారిలో ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి, పార్టీ నాయకులు గట్ల రాజన్న, నోముల శ్రీనివాస్, గాజుల భిక్షపతి, అంతడుపుల సురేష్, ఇంజపెల్లి ప్రవీణ్, శోభన్ బాబు, ఎస్సీ భీముని సారయ్య, రాజు తదితరులు ఉన్నారు.

సీఐని కలిసిన నాయకులు

చిట్యాల: నూతనంగా వచ్చిన సీఐ వేణుచందర్‌ను మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట జిల్లా ఇన్‌చార్జీ అంబాల చంద్రమౌళి, కో ఆర్డినేటర్ నోముల శ్రీనివాస్, మండల కన్వీనర్ నేరెళ్ళ ఓదేలు, అంతడుపుల సురేష్, ప్రవీణ్, రాజు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

గణపురం: మండలంలోని కొండాపూర్‌కు చెందిన ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చాడ కిష్టస్వామి తల్లి అమృతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం ఆమె కుటుంబ సభ్యులను సంఘం జిల్లా అధ్యక్షుడు జోరుక సదయ్య పరామర్శించారు. ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు బోయిని సాంబయ్య, రేగొండ మండల అధ్యక్షులు మారబోయిన ధనుంజయ్, పుల్లూరు రామయ్యపల్లి ఒసైటీ చైర్మన్ పిట్టల కేశవులు, యూత్ జిల్లా కార్యదర్శి గొడుగు స్టాలిన్, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మల్హర్: మండలంలోని చిన్నతూండ్లకు చెందిన రంగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య శనివారం పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. వారి వెంట గ్రామశాఖ అధ్యక్షుడు మిరియాల నరేష్, నాయకులు శ్రీనివాస్, రేవెల్లి లింగయ్య, కొరవెన నరేష్, మొగిళి, తదితరులు ఉన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

చిట్యాల: మండలంలోని చల్లగరిగె రైసింగ్‌సన్ హైస్కూల్లో స్వయంపాలన దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయుడు ఆకుల రమేష్ అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతులను బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా ఎస్ హర్షిత్, డీఈవోగా పి.సంజయ్, వ్యవహరించారు. ఉత్తమ బోధన చేసిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను అలరించాయి. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ..

మొగుళ్లపల్లి: రానున్న కాలంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి బంగారు భవిష్యత్ కోసం కృషి చేయాలని కేశవ స్కూల్ హెచ్ఎం గుండారపు రమేష్ అన్నారు. శనివారం కేశవ్ హైస్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివి విద్యారంగంలో రాణించాలన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు బోధించారు.అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

భూపాలపల్లి రూరల్: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 3న జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ భట్టు విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ కన్వీనర్ భరత్ కుమార్ మాదిగ, మండల నాయకులు చిలువేరు పవన్, రేణిగుంట్ల రాజకుమార్, శ్రావణ్ కుమార్, రాజు, రవీందర్, రాజకుమార్‌మాదిగ పాల్గొన్నారు.

విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి



మాట్లాడుతున్న సీఐ కిరణ్

మహదేవపూర్: విద్యార్థులు చదువుతో పాటు సత్ప్రవర్తనతో మెలగాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రహత్ ఖనమ్ అన్నారు. ఎన్ఎస్ఎస్ ముగింపు సమావేశం బొమ్మాపూర్‌లో ఏర్పాటు చేయగా ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కళాశాల ప్రారంభం నుంచి 15 సంవత్సరాల తర్వాత మొదటిసారి ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ కళాశాలకు మంజూరు కావడం మొదటిక్యాంపు బొమ్మపూర్‌లో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీఐ కిరణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వంగపల్లి పరశురాములు, ఎస్సై రాజ్‌కుమార్, అధ్యాపకులు జన్ను విజయకుమార్, రమేష్, మున్నయ్య, డాక్టర్ రాజు, డాక్టర్ శ్రీనివాస్, రమేష్, రజిత, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొ

4న వారసంత వేలంపాట

భూపాలపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని వారసంత (అంగడి) వేలంపాట నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ అవినాష్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి భూపాలపల్లి, జంగేడు-కాశీంపల్లి అంగడి వేలంపాట పాడేందుకు ఆసక్తి గల వారు ఈ నెల 4న మధ్యాహ్నం 2.30 గంటలలోపు కమిషనర్, భూపాలపల్లి మున్సిపాలిటీ పేరు మీద రూ. 2.50 లక్షల డీడీ తీసి మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు వేలం నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ వెల్లడించారు.

గీత కార్మికుడికి ఆర్థికసాయం

చిట్యాల: మండల కేంద్రానికి చెందిన గుర్రపు గట్టయ్య ఇటీవల తాటిచెట్టుపై నుంచి కింద పడడంతో అతను లేవలేని స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం సర్వాయి పాపన్న గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ శ్రీపతి గోపిగౌడ్, బీసీ సంక్షేమ శాఖ పిన్సిపాల్ కార్యదర్శి, తాడి కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశంకు సమాచారం అందించారు. దీంతో బాధితుడికి ప్రభుత్వం నుంచి రూ.15వేల చెక్కును మంజూరు చేయగా శనివారం బాధితుడికి ఆస్పత్రిలో వారు అందజేశారు. రవీందర్‌గౌడ్, బుర్ర రమేష్ గౌడ్, రాజు గౌడ్ ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు అందరికీ తెలియాలి

టేకుమట్ల(రేగొండ): కేంద్ర ప్రభుత్వ పథకాలు అందరికీ తెలిసేలా కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ జార్ఖండ్ రాష్ట్ర స్పోక్ పర్సన్ సుచితకుమారిసింగ్ అన్నారు. శనివారం రేగొండ మండలంలోని రూపిరెడ్డిపల్లి అంగన్‌వాడీ-2 కేంద్రంలోని పిల్లలతో కాసేపు గడిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీకి వచ్చే పాలు, గడ్లు, బాలామృతం, కురుకురేలు, పప్పులు ప్రతీవి కేంద్ర ప్రభుత్వ నిధులతో చేరుతున్నాయని అన్నారు. అనంతరం రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులతో కాసేపు మాట్లాడారు. అలాగే ఎన్‌క్వాస్‌లో సెంట్రల్‌లో ద్వితీయ స్థానంలో నిలిచినందుకు వైద్యాధికారి హిమబిందుతో మాట్లాడుతూ పీహెచ్‌సీలో అందిస్తున్న వైద్య సేవలు, రికార్డులపై ఆరా తీశారు.



వైద్యాధికారితో మాట్లాడుతున్న సుచితకుమారిసింగ్

మహాసభను విజయవంతం చేయాలి

భూపాలపల్లి రూరల్: దళిత శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో మే 6న హైద్రాబాద్‌లో నిర్వహించే స్వరాజ్య పాదయాత్ర ముగింపు మహాసభను విజయవంతం చేయాలని దళిత్ శక్తి ప్రోగ్రాం జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని పెయింటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాసభకు సంబంధించిన కర పత్రాలను విడుదల చేశారు. విశారదన్ మహారాజ్ 30 మంది బృందం"సభ్యులతో 2022 నుంచి మార్చి15న నాగర్ కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి పట్టణం నుంచి పాదయాత్రను ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల మీదుగా కాలినడక చేస్తూ 2023 మే నెలలో హైదరాబాద్‌కు పాదయాత్ర చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి పెయింటర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాజమొగిలి, సంఘం ప్రధాక కార్యదర్శి కొత్తూరి రవీందర్, నాయకులు రఘు, రమేష్ ,ఎస్.కె పాషా ,ప్రధాన కార్యదర్శి విజయ్, కోశాధికారి సంపత్, గుండ్ల ఓంకార్, ప్రమోద్ పాల్గొన్నారు.



మహాసభ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దళిత్ శక్తి ప్రోగ్రాం, పెయింటర్ సంఘం నాయకులు

మైనార్టీలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

చిట్యాల: రాష్ట్రంలోని మైనార్టీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటు వారి అభివృద్ధి కోసం పని చేస్తుందని కో-ఆప్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ రాజ్‌మహ్మద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మసీదులలో నమాజ్ చేసే ఇమామ్ మౌజనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసినందుకు సీఎం కేసీఆర్‌కు, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ మహమ్మద్ మసీయాల్లఖాన్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అనర్హత వేటు ప్రజాస్వామ్యానికే చీకటి రోజు

టేకుమట్ల: కాంగ్రెస్ జాతీయ నేత, ఎంపీ రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యానికే చీకటి రోజు అని పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఓబీసీ సెల్ చైర్మన్ ఒరంగంటి శేఖర్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపెల్లి వీరేశం, యూత్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు సంపత్, సదానంధం, జంగ మధుకర్, రమేష్, పాల్గొన్నారు.

రేగొండలో.

పార్టీ జాతీయ నాయకులు, ఎంపీ రాహుల్‌గాంధీపై కేంద్ర ప్రభుత్వం అనర్హత వేటు వేయడం నీతిమాలిన చర్య అని రేగొండ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్టీసెల్ మండల అధ్యక్షులు బానోతు రవిందర్, నాయకులు గండి తిరుపతి, అస్లాం, బొల్లెపెల్లి చంద్రమౌళిగౌడ్, రహీం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్హల్‌రావు, రాజయ్య

రాజకీయ కక్షతోనే అనర్హత వేటు

మల్హర్ : రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై బీజేపీ కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ సభ్యత్వంపై అనర్హత వేటు వేసిందని ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్యలు ఆరోపించారు. కార్యక్రమంలో తాడిచర్ల గ్రామశాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, పాక్స్ డైరెక్టర్ వీ.తిరుపతిరావు, ఆకుల శ్రీనివాస్, ప్రభాకర్, దుర్గాప్రసాద్, సతీష్, రాజు, యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీని ఎదుర్కొలేకనే కుట్ర

మహాముత్తారం: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ఎదుర్కొలేకనే బీజేపీ ప్రభుత్వం కుట్ర చేసిందని మహాముత్తారం కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఎస్టీ, ఎస్టీసెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌ను ఎదుర్కొలేకే మోదీ రాజకీయ కుట్ర...

మొగుళ్లపల్లి: రాహుల్ గాంధీని ఎదుర్కొలేకనే ప్రధాని మోదీ రాజకీయ కుట్ర చేస్తున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు క్యాతరాజు రమేష్, అధికార ప్రతినిధి నీరటి మహేందర్, రత్నాని గోపాల్‌రావు, రాజేశ్వర్ రావు, పడిదల ప్రకాష్ రావు, మహ్మద్ రఫీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల్లో మొక్కలను సంరక్షించాలి

మహాముత్తారం: నర్సరీల్లోని మొక్కలను సంరక్షించే బాధ్యత సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులపై ఉంటుందని ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని యామన్‌పల్లి, మాదారం, జీలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వననర్సరీలను ఆయన పరిశీలించారు. అనంతరం విత్తనాలు మొలకెత్తక ఖాళీగా ఉన్న బ్యాగులను గుర్తించి అట్టి బ్యాగుల్లో విత్తనాలను నాటాలని సూచించారు. నర్సరీల్లో మొక్కలు సరిగాలేని పక్షంలో పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ వెంట పంచాయతీ అధికారి శ్రీనివాస్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఆంజనేయులు